# తెలుగు జోక్స్

by మధు రొండా

1

దశరథమహారాజుకు ఎంతమంది పుత్రులు?

"ఒరేయ్ సన్నీ.. దశరథుడికి ఎంతమంది కొడుకులో చెప్పు..?"

అడిగింది టీచర్

"నలుగురు మేడమ్.." చెప్పాడు సన్నీ

"గుడ్.. మరైతే వాళ్లెవరో వరుసగా చెప్పేసేయ్..?"

"మొదటివాడు, రెండోవాడు, మూడోవాడు, నాలుగోవాడు.. టీచర్!!"

2

హైదరాబాద్‌లో చేప, మందు ఫ్రీ అంటగా...

రాజేష్ : బావా... హైదరాబాద్‌లో చేప, మందు ఫ్రీ అంటగా...

బయలుదేరి వస్తున్నావా...

సురేష్ : ఒరేయ్ దరిద్రుడా... దాని అర్థం అది కాదురా... చేప, మందు

కాదురా చేపమందు.

16

రవి : అంత చలిగా ఉంటే స్విమ్మింగ్‌పూల్‌లో స్నానం చేశావేంటిరా.

సోము : ఆ మాత్రం తెలుసులేవోయ్. స్వెటర్ వేసుకుని చేశాను అని చెప్పాడు రవి.

17

అసలు మగాడంటేనే ఘాటుగా, కారంగా, మిర్చీలా ఉండాలి గురువుగారూ... చెప్పాడు శిష్యుడు.

నిజమే కానీ, ఎంత ఘాటుగా, కారంగా ఉన్న మిర్చీనయినా ఆడాళ్లు పచ్చడి చేయకుండా వదలరు నాయనా... నెత్తి తడుముతూ చెప్పాడు గురువు.

39

తల్లి : నీ వయసులో ఉన్నప్పుడు నాకు ఏ సబ్జెక్టులోనైనా తొంభైకి పైగా మార్కులొచ్చేవి తెలుసా?

కూతురు : ఫేస్ బుక్ లేదు, వాట్సప్ లేదు. బోరు కొట్టి దిక్కు తోచక చచ్చినట్లు చదివి వుంటావు. మార్కులు రాక చస్తాయా... దానికే ఇంత బిల్డప్పా?

40

రాజు : ఏవండి మూర్తి గారు...మీ ఇంట్లో విచిత్రంగా ఎలుకని చూసి పిల్లి భయపడి పరిగెడుతున్నది ఏంటి?

మూర్తి : పిల్లిని నేను పెంచాను. ఎలుకని మా ఆవిడ పెంచింది... అంతే.

62

టీచర్: వాసూ... పరీక్షల్లో నీ స్నేహితుడికి లేఖ రాయమంటే రాయలేదేం...

వాసు : రాశా కదా టీచర్..

టీచర్: మరేది కనిపించడం లేదిక్కడ..

వాసు : రాసి పోస్ట్ బాక్సులో వేశా టీచర్.

63

టీచర్ : రవి, వర్షం వచ్చేటప్పుడు ఉరుములు ఎందుకు వస్తాయిరా.

స్టూడెంట్ : భూమి పూర్తిగా తడిసిందో లేదో తెలుసుకోవడానికి వానదేవుడు టార్చిలైట్ వేసి చూస్తాడు టీచర్.

73

ఖ-క లకు ఎంత తేడా వుందో ఈ జోకును బట్టి తెలుసుకోవచ్చు

లాయర్: "మీ వివాహానికి కారణం?"

రవి: "ప్రేమలేఖ"

లాయర్ : "మరి ప్రేమించి పెళ్ళి చేసుకుని.. ఇప్పుడు

విడాకులెందుకు?"

ఆనంద్: "ప్రేమలేక.

74

తండ్రి: చిన్నూ, మీ మమ్మీ ఏంట్రా మౌనంగా వుంది.

కొడుకు: ఉదయాన్నే అమ్మ లిప్‌స్టిక్ అడిగితే ఫెవిస్టిక్ ఇచ్చా నాన్నా.

96

"మీ నాన్న కట్నంగా కారు ఇస్తే కానీ నిన్ను పెళ్లి చేసుకోను అన్నాడు...!" కోపంగా సుందర్

"అదేం కర్మండీ.. కారేం గొప్ప.. మా నాన్న రైలు బండే ఇస్తానన్నాడు. మీ నాన్నతో చెప్పి వెంటనే రైల్వే లైన్ వేయించండి..!" కూల్‌గా చెప్పింగి సుందరి.

97

"నీ మెడలోని నెక్లెస్ బావుంది. ఎక్కడిదోయ్?" అడిగాడు రాజు

"బావుంది కదండి. నిన్న రాత్రి మీరు లేటుగా వచ్చాక చెక్ చేస్తే మీ కారు వెనుక సీటులో పడుంది...!" చెప్పింది భవాని.

"ఈ జన్మకి మన ప్రేమ సఫలం కాదు. వచ్చే జన్మలో మనమిద్దరం పెళ్ళి చేసుకుందాం. ఇప్పుడు విడిపోదాం..!" అన్నాడు రాజు

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Telugu+Jokes](http://kinige.com/book/Telugu+Jokes)**

* * *